www.jananinadam.com

Follow :

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

ఆదివారం 25-10-2026

సంపుటి : 2 సంచిక : 166

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

ఇండియా' కూటమిజపాన్ వద్దు

రూ. 10,000 కోట్ల నష్టం వస్తుంది!: రాహుల్ గాంధీకి వ్యాపారుల విజ్ఞప్తి

నవంబర్ 1న ఢిల్లీలో 'ఇండియా' కూటమి ర్యాలీ

వాయిదా వేయాలని వ్యాపారుల విజ్ఞప్తి

దీపావళి సీజన్లో రూ.10,000 కోట్ల వ్యాపారం నష్టపోతామని వర్తక సంఘం ఆందోళన

రామ్ లీలా మైదానం పరిసరాల్లోని 20 మార్కెట్లపై ర్యాలీ ప్రభావం చూపుతుందని వెల్లడి

గత నెలలో జరిగిన ర్యాలీల వల్ల రూ.3,000 కోట్లు నష్టపోయామని ఆవేదన

నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, పండగ తర్వాత ర్యాలీ నిర్వహించాలని కోరిక



ఢిల్లీలోని రామ్లోలా మైదానంలో నవంబర్ 'ఇండియా' కూటమి నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీని వాయిదా వేయాలని వ్యాపార వర్గాలు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కోరాయి. దీపావళి పండగ సీజన్లో ఈ ర్యాలీ నిర్వహిస్తే సుమారు రూ.10,000 కోట్ల మేర వ్యాపార నష్టం వాటిల్లుతుందని ఛాంబర్ అఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ లేఖ రాశారు.పండగ సీజన్ను దృష్ట్యాలో ఉంచుకుని నవంబర్ 10 తర్వాత ర్యాలీని నిర్వహించాలని ఆయన ఆ లేఖలో సూచించారు. నవంబర్ 6న ధంతేరస్, నవంబర్ 8న దీపావళి ఉన్న నేపథ్యంలో కొనుగోళ్ల కోసం ప్రజలు భారీగా మార్కెట్లకు వస్తారని, ఈ సమయంలో ర్యాలీ నిర్వహిస్తే వాణిజ్య కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. దీపావళి పండగ వేళ ఢిల్లీ వ్యాప్తంగా బంగారం, వెండి, ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, గృహోపకరణాలు, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, వాహనాలు, స్థిరాస్తి, గిఫ్ట్ ఆర్టికల్స్ వంటి అన్ని రంగాల్లో కలిపి సుమారు రూ.25,000 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని సీటీఐ అంచనా వేసింది.

దామరచర్లలో గుంజకు కట్టి కొట్టినా తప్పులేదు: కేసీఆర్పై రేవంత్ రెడ్డి

తీవ్ర వ్యాఖ్యలు...



యాద్రి ప్లాంట్ లక్ష కోట్ల అవినీతికి కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపణ

విదేశీ బొగ్గు కోసమే దూరంగా ప్లాంట్ నిర్మాణం

క్షుద్రపూజలు చేసేవాళ్లు నీతులు చెబుతున్నారంటూ హరీశ్పై విమర్శలు

కేసీఆర్ కుటుంబం ఏ వ్యాపారాన్నీ వదల్లేదని ఆరోపణ

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అడ్డం పెట్టుకుని రూ. లక్ష కోట్ల భారీ అవినీతికి కేసీఆర్ డిజైన్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు.ఈ కుంభకోణానికి సూత్రధారి ప్రతిమా శ్రీనివాస్ అని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడైనా ముడిసరుకు లభించే ప్రాంతంలోనే పరిశ్రమలు స్థాపిస్తారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం బొగ్గు లభించే చోట కాకుండా కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన దామరచర్లలో యాదాద్రి ప్లాంట్ను నిర్మించిందని విమర్శించారు. దీనివల్ల రూ.28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం రూ.37,800 కోట్లకు పెరిగిందని, అంటే అదనంగా రూ.9,800 కోట్లు భారం పడిందని వివరించారు. 40 ఏళ్లలో రూ. లక్ష కోట్ల అవినీతి కోసమే ఈ ప్లాంట్ను కేసీఆర్ డిజైన్ చేశారని రేవంత్ ఆరోపించారు.ఈ ప్రాజెక్టును గ్రేడ్-6 బొగ్గుతో నడిచేలా రూపొందించి. ఏటా 14 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకునేలా ప్రణాళిక వేశారని మండిపడ్డారు. ఇంత పెద్ద అవినీతికి పాల్పడిన



టీసీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ 24: సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,వివేక్ వెంకట్ స్వామి,ఏఐసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్,ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూన్యాయవాదులు ప్రత్యేక మైన వృత్తి తెలంగాణ రావడంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది2023 లో ప్రజా పాలన ప్రభుత్వం రావడంలో మీరు కీలక పాత్ర పోషించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తోటి న్యాయవాది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ని గెలిపించడానికి కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన అడ్వకేట్ లకు సంబంధించి సముచిత న్యాయం జరగాల్సి ఉందిగతంలో జరిగిన నియామకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ అనుబంధ వారికి అవకాశాలు ఇవ్వాల్సి ఉందితెలంగాణ లోని 33 జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఉన్నాయి. అక్కడ అడ్వకేట్స్ పార్టీకి సంబంధించిన లీగల్ ఇష్యూస్ కి అండగా ఉండాలిప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై కూడా పార్టీ లీగల్ సెల్ అండగా ఉండాలిపార్టీ కార్యకర్తలకు ప్రొటెక్ట్ చేసే సమయంలో

ఇక అర్జిదారు ఇంటికే మీసేవ సేవలు..



హైదరాబాద్ 24: మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేదుఇంటికే వద్దకే ప్రతినిధులుటోల్ఫ్రీ నంబర్ రిలీజ్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.తెలంగాణ పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక అడుగు వేశారు. ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే చేర్చేందుకు ఉద్దేశించిన 'మీ సేవ డోర్స్టెప్ డెలివరీ' సేవల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. పౌరులు మీ సేవా కేంద్రాలు, ఆధార్ సెంటర్ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సుదీర్ఘమైన క్యూలలో నిలబడే ఇబ్బందులకు శాశ్వతంగా చెక్ పెడుతూ ప్రభుత్వం ఈ నూతన సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇంటి వద్దకే ఆరు రకాల సేవలు 1100 టోల్ఫ్రీ నంబర్తో బుకింగ్. ఈ పథకం ద్వారా ఆదాయం, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నమోదు, వివరాల అప్డేట్ సేవలను నేరుగా ఇంటి వద్ద నుంచే పొందే వెసులుబాటు లభిస్తుంది. ప్రజలు కేవలం 1100 టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయడం ద్వారా లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా తమకు కావలసిన సమయానికి స్లాట్ సేవలను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న సమయానికి మీ సేవా ప్రతినిధులు నేరుగా ఇంటికే వచ్చి అవసరమైన వివరాలను నమోదు చేసుకుని, నిబంధనల ప్రకారం వర్తించే రుసుముతో సేవలందిస్తారు.గ్రేటర్ పరిధిలో పైలట్ ప్రాజెక్ట్ తొలి నెలలోనే విశేష స్పందన..ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ డోర్స్టెప్ సేవలకు ప్రారంభమైన తొలి నెలలోనే ప్రజల నుండి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది.1100 టోల్ఫ్రీ నంబర్కు ఏకంగా 3,885 కాల్స్ రావడం ఈ వ్యవస్థ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. డిజిటల్ గవర్నెన్స్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా,ముమ్ముందు ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు సాంకేతిక సంస్కరణలు వేగవంతం చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

సీఎం విజయ్ కీలక నిర్ణయం..

ప్రశంసించిన కేంద్రం!

తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి ప్రశంసలు

చెన్నై విమానాశ్రయంలో ఏటీఎఫ్ వ్యాట్ 29 నుంచి 16 శాతానికి తగ్గింపు

ఇతర విమానాశ్రయాల్లో వ్యాట్ 29 శాతం నుంచి ఒక శాతానికి తగ్గింపు

నవంబర్ 1 నుంచి 2027 అక్టోబర్ 31 వరకు రాయితీ అమలు

నిర్ణయాన్ని స్వాగతించిన ఇండిగో విమానయాన సంస్థ

విమాన కనెక్టివిటీ, పర్యాటక రంగానికి ప్రయోజనం చేకూరే అవకాశం



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలోని విమా నాశ్రయాల్లో విమాన ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ తమిళ నాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతించారు. విమాన ప్రయాణాన్ని మరింత అందు బాటులోకి తీసుకురావాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో విమానయాన సంస్థలకు ఈ నిర్ణయం

బ్యారేజెస్ రిహాబిలిటేషన్ చెబుతున్నట్టు



నీళ్లు ఎత్తిపోయలేం కాళేశ్వరం నుండి నీళ్లు లిఫ్ట్ చేయకూడదని తాము చెప్పలేదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హైకోర్టుకు తెలిపిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రైతులకు నీటిని ఎత్తిపంపాలా లేదా అనే నిర్ణయం తమ చేతిలో లేదని, దానిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని చీనరీరీ ఇప్పటికే పేర్కొంది. ఈ క్రమంలో నీళ్లు ఎత్తిపోయడం కుదరదంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బ్యారేజెస్ రిహాబిలిటేషన్ వాళ్లు చెబుతున్నట్టుగా నీళ్లు ఎత్తిపోయడం వీలుకాదని అన్నారు. మూడు బ్యారేజ్లు కూడా బ్యారేజ్ గేట్లు ఎత్తి పెట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లఖిత పూర్వకంగా ఇచ్చింది. గేట్లు ఎత్తిపెట్టి పంప్ హౌజ్లు వాడలేం. ఇది చాలా స్పష్టంగా చెబుతున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రైతులకు నీటిని ఎత్తిపంపాలా లేదా అనే నిర్ణయం తీసుకునే అధికారం జాతీయ

బ్యారేజెస్ రిహాబిలిటేషన్ చెబుతున్నట్టు

మొదటిపేజీ తరువాయి...

ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ లేదని ఇప్పటికే స్పష్టం చేసింది. చీఫరీరీ ప్రధాన బాధ్యత ఆనకట్టలు, బ్యారేజీల భద్రత, నిర్మాణ స్థిరత్వాన్ని పర్యవేక్షించడం మాత్రమే.. ఆనకట్టల తనిఖీలు, భద్రతా పరిస్థితుల పరిశీలన, నిర్వహణ, పునరుద్ధరణ వంటి అంశాల పై చీఫరీరీ దృష్టి ఉంటుంది. ఇది సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన విధానపరమైన నిర్ణయమని తెలిపింది.

దామరచర్లలో గుంజకు కట్టి కొట్టినా తప్పులేదు: కేసీఆర్పై రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు...

మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్ను, మాజీ మంత్రి జగదీశ్రెడ్డిని దామరచర్లలో గుంజకు కట్టేసి కొట్టినా తప్పులేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాకే ఒడిస్సాలోని నైనీ గని నుంది బొగ్గు తెచ్చి రైతులకు విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎ ఎస్ నేత హరీశ్రావుపై కూడా రేమత్ ఫాటుగా స్పందించారు. "క్షుద్రపూజలు చేసేవాళ్లు కూడా నీతులు చెబితే తెలంగాణ ప్రజలు ఎలా నమ్ముతారు? మంత్రగాళ్లు, నేరగాళ్లను నమ్మాల్సిన పని లేదు" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం ఇనుక, బొగ్గు, భూములు, డ్రగ్స్, గంజాయి, కొకైన్ ఇలా దేన్నీ వదల్లేదని ఆరోపించారు. ఆంధ్రాలోని కాలేజీలు, ఆసుపత్రులకు పాలు సరఫరా చేసే వ్యాపారం హరీశరావు చూసుకుంటే, విదేశీ విస్కీ వ్యాపారాన్ని సంతోష్ రావు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్లో 'బానిక్' పేరుతో ప్రత్యేక పర్మిషన్తో వ్యాపారం సడుపుతున్నారని, దేశంలో ఇలాంటి అనుమతి ఉన్నది. అదొక్కటేనని రేవంత్ రెడ్డి విమర్శించారు.

సీఎం విజయ్ కీలక నిర్ణయం.. ప్రశంసించిన కేంద్రం!

మొదటిపేజీ తరువాయి...

కొంత ఊరటనివ్వనుంది. తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. చెన్నై విమానాశ్రయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) పై వ్యాట్ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి తగ్గించారు. రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో ఈ పన్నును 29 శాతం నుంచి కేవలం ఒక శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని నగరాల మధ్య విమాన సర్వీసులను పెంచడు. విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులను తగ్గించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలు. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్లో స్పందించారు. విమాన ఇంధనంపై వ్యాట్ తగ్గింపు విమానయాన రంగానికి స్వాగతించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి విజయ్కు ధన్యవాదాలు తెలిపారు. విమాన ప్రయాణాన్ని మరింత చౌకగా మార్చేందుకు కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనివేయాలని, ప్రయాణికుల ప్రయోజనాలే ఉన్నమి ప్రాధాన్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కూడా తమిళనాడు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ముఖ్యమంత్రి విజయ్ కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి చర్యలతో విమాన మార్గాల అనునంధానం మెరుగుపడుతుందని, రాష్ట్రంలో పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొంది. విమానయాన రంగం మరింత బలోపేతం కావడానికి, విమాన ప్రయాణం ఎక్కువ మందికి



అందుబాటులోకి రావడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదపడతాయని అభిప్రాయపడింది. తమిళనాడులో విమాన ఇంధనంపై అధిక పన్నుల కారణంగా కొత్త విమాన సర్వీసులను ప్రారంభించేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు గతంలో వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా కోయంబత్తూరు, సేలం వంటి పారిశ్రామిక నగరాల నుంచి మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించాలన్న డిమాండ్లు ఉన్నాయి. తాజాగా ప్రకటించిన పన్ను తగ్గింపుతో రాష్ట్రంలోని విమాన కనెక్టివిటీ మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే, ఈ నిర్ణయం వల్ల విమాన టికెట్ల ధరలు ఎంతమేర తగ్గుతాయన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

టీసీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మొదటిపేజీ తరువాయి...

లీగల్ అండగా ఉండాలినామినేటెడ్ పోస్టుల్లో మీకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఎలకతుర్తి లాంటి ప్రాంతాల్లో కూడా ప్రభుత్వం కోర్టులు ఏర్పాటు చేసిందిన్యాయపరమైన పదవుల్లో కాంగ్రెస్ వారికి అవకాశాలు ఇవ్వడం న్యాయ పరమైన సలహాలు ఇవ్వడంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కారం చేయడంలో వారికి ఇళ్ల స్థలాలు ఇల్లు ఇచ్చే ఆలోచనపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

నీటిని పొదుపుగా వాడాలి..

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ 24: గ్లోబల్ వార్మింగ్, ఎల్నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, భూగర్భ జలాల సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల్లో భాగంగా 31వ డివిజన్లోని ఖాన్పూర్ రోడ్ నంబర్ 11, ప్రవిష్టా రోడ్డులో స్థానిక కార్పొరేటర్ సయ్యద్ ముఖ్తదర్ హుస్సేన్ అలీతో కలిసి రూ.50 లక్షల యూఐడీఎఫ్ నిధులతో ఆర్సీసీ, ఎస్డబ్ల్యూజీ పైపులైన్ డ్రైనేజీ, సీసీ ప్యాచ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని 66 డివిజన్లలో రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నగర అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు సమకూర్చామని, త్వరలో పలు ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. రోడ్లపై పశువులను వదలకుండా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

కాళేశ్వరం పేరుతో ప్రజాధనం వృథా చేసిన కేసీఆర్

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ.

జయశంకర్ భూపాలపల్లి24: కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరమని చెప్పి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ స్థాయిలో ప్రచారం చేసుకున్నారని, కానీ నేడు అదే ప్రాజెక్ట్ రాష్ట్రంపై ఆర్థిక భారంగా మారిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్ర విమర్శలు చేశారు.మొదట సుమారు రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్ట్ను రీడిజైన్ల పేరుతో రూ.1.5 లక్షల కోట్ల వరకు పెంచారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ప్రాజెక్ట్లో కుంగిపోయిన నిర్మాణాలను పునరుద్ధరించి పూర్తిస్థాయిలో నడపాలంటే మరో రూ.25 వేల కోట్ల భారం రాష్ట్రంపై పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రాజెక్ట్ నిర్వహణకే ఏటా సుమారు రూ.10 వేల కోట్ల విద్యుత్ ఖర్చు అవుతుందని, దాదాపు 8,500 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని పేర్కొన్నారు. మరోవైపు రుణాలపై వడ్డీ, అసలు చెల్లింపులు కలిపి సుమారు రూ.14 వేల కోట్ల వరకు భారంగా మారుతున్నాయని అన్నారు. రెండు మూడు బ్యారేజీలు కుంగితే రూ.500 లేదా రూ.1,000 కోట్లు పెడితే సరిపోతుందని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించడమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను ఉ



ద్దేశించి విమర్శించారు.కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును వృథా చేశారని ఎంపీ వంశీ కృష్ణ ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ను రాష్ట్రానికి శాశ్వత ఆస్తిగా కాకుండా భారీ అప్పులు, నిర్వహణ ఖర్చులతో కూడిన భారంగా మార్చారని అన్నారు.రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, కాళేశ్వరం ప్రాజెక్ట్పై జరిగిన వ్యయాలు, డిజైన్ మార్పులు, నిర్మాణ వైఫల్యాలపై పూర్తి స్థాయి పారదర్శకత తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎల్నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 24: జిల్లాలో ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం లోటు ఏర్పడి కరువు పరిస్థితులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్గా వ్యవహరించనుండగా, జిల్లా వ్యవసాయ అధికారిని మెంబర్ కన్వీనర్గా, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు కమిటీ సభ్యులుగా ఉన్నారు. కరువు పరిస్థితులను నిరంతరం వర్యవేక్షించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, కరువు నివారణ ప్రణాళిక అమలు తీరును నిశితంగా పరిశీలించడం తదితర బాధ్యతలను ఈ కమిటీ నిర్వర్తిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. వర్షపాతం లోటు, భూగర్భ జలాల స్థితిగతులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ప్రతి వారం సమీక్షించడం,ప్రభావిత గ్రామాలను సందర్శించి వరిస్థితులను అంచనా వేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం,సంబంధిత శాఖల ద్వారా కరువు నివారణ



చర్యల అమలును పర్యవేక్షించడం,పంటల వైవిధ్యీకరణ, తాగునీటి సరఫరా, పశువులకు దాణా, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై జిల్లా స్థాయి కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు.కరువు ప్రభావం నెలకొనేందుకు అవకాశం ఉన్న మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి తక్షణ నివారణ చర్యలు చేపట్టడం, వాస్తవ పరిస్థితులపై రోజువారీ నివేదికలను సమర్పిస్తుందని, తద్వారా ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కేసుల బారిన పడకుండా, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం సులువు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి.

జయశంకర్ భూపాలపల్లి.24: వ్యక్తిగత రాగద్వేషాలు కలిగి ఉండడం, ప్రతీకార చర్యలకు పూనుకోవడం, కేసుల బారిన పడటం వ్యర్థమని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి తాడూరు మహతి వైష్ణవి తెలిపారు. ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్, కమ్యూనిటీ మీడియేటర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. జడ్జీ మాట్లాడుతూ కేసుల్లో చిక్కి ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలని, మధ్యవర్తిత్వం ద్వారా కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదనే విషయాన్ని అందరికి అవగాహనా కల్పించాలని సూచించారు. చిన్న పిల్లల సురక్షిత బాల్యం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న అవేర్నెస్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని పరిరక్షించడం మన బాధ్యత అని



గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్ పీ.ఆనంద రావు, కనపర్తి కవిత, ఎస్.రవీందర్, మంగళపల్లి రాజ్ కుమార్, ఇందరపు శివకుమార్, ఎల్.విష్ణు, ఏ.రవికుమార్, అంబాలా ఆనందం, రాజమౌళి, రాజ్ కిరణ్, పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్, రజని, సందీప్ రాజ్, కిరణ్, అంజయ్య, లక్ష్మి నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప,జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ 24: శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు.పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం



చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

: జీజీహెచ్ తనిఖీలో కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ 24: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జీజీహెచ్ కి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీనతో కలిసి ఆసుపత్రిలోని యూనిట్, ఫిమేల్ వార్డు, ఓపీ, సర్జికల్ తదితర వార్డులను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు.రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతగా చేపట్టడంలో రాజీ పడొద్దు, జీజీహెచ్ లో రోగులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మరమ్మత్తుల కోసం కలెక్టర్ ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా కొనసాగుతున్న పనుల వివరాలను టీజీఎంఐడీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జరుగుతున్నప్యాచ్ వర్క్ లు, మరుగుదొడ్ల పనులు, గదుల్లో, కిటికీల పనులు, ఇతర మరమ్మతులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో చేపట్టి.. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.క్రిటికల్ కేర్ సెంటర్ పరిశీలన:గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు



అందించేందుకు రూ.ఆరున్నర కోట్లతో ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ మిషన్లు ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్ ను కలెక్టర్ వైద్య అధికారులతో కలిసి సందర్శించారు. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, వైద్య సిబ్బంది ఉన్నారుమున్సిపల్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో రోగుల సహాయకుల కోసం రూ. 35 లక్షలతో ఏర్పాటు చేసే విశ్రాంతి గదుల షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.

స్థానిక సమరానికి కూటమి కసరత్తు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులపై కీలక చర్చలు

నంద్యాల 24: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, బీజేపీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల వ్యూహాలపై దృష్టి సారించారు.టీడీపీ జిల్లా సమన్వయ బాధ్యుడు వైకుంఠం ప్రభాకర్ చౌదరిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, బీజేపీ నాయకులతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, ఆయా ప్రాంతాల్లో పార్టీ పరిస్థితులు, అభ్యర్థుల బలాబలాలపై చర్చించినట్లు తెలిసింది.కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, అభ్యర్థుల ఎంపికలో స్థానిక పరిస్థితులకు ప్రాధాన్యం ఇవ్వడం, ఎన్నికల్లో



విజయావకాశాలను మెరుగుపరచుకునే అంశాలపై నాయకులు చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలాన్ని చాటేందుకు టీడీపీ, బీజేపీ నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 24: గోదావరి పుష్కరాలు- 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మండల తహసిల్దార్ రఫతుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్, జిల్లా దేవాదాయ అధికారి రవి లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసిందని, పుష్కర ఘాట్ల నిర్మాణం, ప్రధాన దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. బానర ఆలయానికి 354 కోట్ల రూపాయలు కేటాయించగా, అందులో 324 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన సుమారు 30 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో సమకూరనున్నాయని తెలిపారు. కాళేశ్వరం ఆలయానికి 198 కోట్ల రూపాయలు, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయానికి 276 కోట్ల రూపాయలు, ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితో పాటు పుష్కర ఘాట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 1 వేయి కోట్ల రూపాయలు, ప్రధాన దేవాలయాల అభివృద్ధికి సుమారు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కందకుర్తి, మంథని తదితర ప్రాంతాలలోని ఆలయాలు, ఘాట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాలలో ఇప్పటికే సుమారు 40 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారానికొకసారి సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి 58 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అక్కడి రాతి నిర్మాణ పనుల కారణంగా కొన్ని పనులకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, పుష్కరాల సమయంలో భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని, నీటిమట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పనులు చేపడతామని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా టెంట్ సిటీలు, పార్కింగ్ స్థలాలు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖకు అవసరమైన బడ్జెట్ కేటాయించామని, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరంలోని ప్రధాన ఘాట్ల వద్ద గోదావరి హారతి నిర్వహించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గోదావరి తీరంలోని 67 ఘాట్లకు కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 5 నుంచి 6 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పుష్కరాల సమయంలో తాత్కాలిక వసతి, ఇతర సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధమవుతోందని తెలిపారు. వట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి తీరం వద్ద పుష్కర ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని గోదావరి తీరం వద్ద కొనసాగుతున్న పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ లతో కలిసి పరిశీలించారు. పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని చెరువు వద్ద పర్యాటక ప్రాంత అభివృద్ధి అంశంపై పరిశీలించారు. వట్టణంలోని మదన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల, దేవాదాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీమ్ 86 వర్ధంతికి

పటిష్ట భద్రతా ఏర్పాట్లు - ఎస్పీ నితికా పంత్



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: కుమ్రంభీం వర్ధంతి సందర్భంగా జోడేఘాట్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.ఈ నెల 26న జోడేఘాట్ లో జరిగే వర్ధంతి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.శుక్రవారం జోడేఘాట్ లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణం, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలు, వాహనాల నియంత్రణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా చర్యలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, వాంకిడి సీఐ వేణుగోపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, కేరమేరి ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు

చోర్పల్లిలో ఖేత్ బచావో అభియాన్



జననినాదం,సిర్పూర్(యు), అక్టోబర్ 24: రైతులు పంటల సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి పంటల సంరక్షణ, నీటి పొదుపు, సాగునీటిని సమర్థంగా వినియోగించుకునే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. భూసారాన్ని కాపాడుకుంటూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఓ వెంకట్, ఏ ఈ సంజయ్, ఏఈవో ఖలీల్, ఉపసర్పంచ్ ఆత్రం నీలకంఠరావు, గ్రామ పటేల్ మార్సకోలా జంగు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకం కింద ఆర్థిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రధానమంత్రి రహత్ పథకం ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ తెలిపారు.శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర రహదారులు-భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రహదారి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం పీఎం రహత్ పథకం కింద రూ. 1.50 లక్షల లోపు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. గాయపడిన వారు 24 గంటల్లోపు, తీవ్రంగా గాయపడిన వారి వివరాలను 48 గంటల్లోపు ఈ-దార్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పథకంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పీ నితికా పంత్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్ లతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం రహత్ పథకం కింద రహదారి ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య, రహదారులు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఈ-దార్ మేనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిలిపే వైద్య వృత్తి ఎంతో గొప్పది!



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: అన్ని వృత్తుల్లో ప్రాణాలు కాపాడే వైద్య వృత్తి అత్యంత గొప్పదని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్కోట్ సెర్మనీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యం అంటే కేవలం మందులు ఇవ్వడం, చికిత్స చేయడమే కాదని, రోగికి ధైర్యాన్ని, భరోసాను కల్పించడం కూడా వైద్యుడి బాధ్యత అని పేర్కొన్నారు. వైద్య విద్య ఎంతో కష్టంతో కూడుకున్నదని, దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి, వైద్య విద్యలో సీటు సాధించడం గొప్ప విషయమని అభినందించారు.తన తండ్రి వైద్య వృత్తిలో ఉన్న సమయంలో రోగుల వల్ల ఎంతో ఓర్పు, ఆప్యాయతతో వ్యవహరించేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణించిన తర్వాత కూడా ప్రజలు ఆయన సేవలను గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. వైద్యులు రోగులతో మాట్లాడే మాటలు, చూపించే ఆప్యాయత, వ్యవహరించే తీరు రోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని వివరించారు. వైద్య విద్యార్థులు తమ అధ్యాపకులు, ప్రొఫెసర్లు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నైపుణ్యం, మానవత్వం కలిగిన వైద్యులుగా ఎదిగి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కళాశాల సిబ్బంది, ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



వైద్యపరమైన రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలి

అర్ధమయ్యే రీతిలో ప్రిస్క్రిప్షన్ ఉండాలి

వైద్యరంగ నిపుణులకు అవగాహన సదస్సులో జిల్లా జడ్జి



నిజామాబాద్, అక్టోబర్ 24 : వైద్య వృత్తిలో కొనసాగుతున్న వారు వైద్యపరమైన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, వాటిని జాగ్రత్తగా భద్రపర్చాలని జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులకు, వైద్య రంగ నిపుణులకు వివిధ అంశాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా జడ్జి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే తదితరులు పాల్గొన్నారు. వైద్యుల హక్కులు, వైద్య సేవల్లో చట్టపరమైన బాధ్యతలపై జిల్లా జడ్జి, కలెక్టర్, ఇతర వక్తలు ముఖ్య సూచనలు చేశారు. హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ అండ్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (ప్రివెన్షన్ ఆఫ్ వయలెన్స్) చట్టం--2025, వైద్య రికార్డుల నిర్వహణ, వాటి చట్టపరమైన ప్రాముఖ్యత, న్యాయపరమైన విచారణల్లో వాటి ప్రామాణికత తదితర అంశాలపై ఈ సదస్సులో అవగాహన కల్పించారు. వైద్య సేవలందించే సమయంలో చట్టపరమైన నిబంధనలను పాటించడం, వైద్య రికార్డులను సక్రమంగా నిర్వహించడం, వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా వైద్యులు, రోగుల హక్కులను పరిరక్షించడంతో పాటు న్యాయ ప్రక్రియకు సహకారం అందించిన వారు అవుతారని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. న్యాయవ్యవస్థలో వైద్యులు భాగస్వాములుగా వ్యవహరించాల్సిన ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.నారాయణ, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.దుర్గాప్రసాద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నీలిమ ముద్దసాని, ట్రైనీ కలెక్టర్ సురేష్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.సుభాష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎ.విశాల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, రాష్ట్ర వైద్య మండలి జిల్లా ఇన్చార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ రాథోడ్, రాజ్ కుమార్ సుబేదార్, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 26న విద్యాసంస్థలకు సెలవు

రెసిడెన్షియల్ పాఠశాలలకు మినహాయింపు

కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: 86వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 26న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. అయితే రెసిడెన్షియల్ పాఠశాలలకు ఈ సెలవు వర్తించదని స్పష్టం చేశారు.
ఈ నెల 26న ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 14న (రెండో శనివారం) జిల్లాలోని అన్ని పాఠశాలలు పనిచేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు గమనించాలని సూచించారు.

పి.ఎం. రహత్ పథకం ద్వారా రోడ్డు

ప్రమాద బాధితులకు చికిత్స

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 24: పి.ఎం. రహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఉచిత చికిత్స అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సహాయం అందించి, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పి.ఎం. రహత్ పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం క్రింద పోలీసుల ఆమోదం పొందిన కేసులలో అర్హులైన రహదారి ప్రమాద బాధితులకు గరిష్ఠంగా 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఉచిత చికిత్స అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 7 రోజుల వ్యవధికి సంబంధించిన చికిత్సా సదుపాయం ఉంటుందని, రోడ్డు ప్రమాద వివరాలను నిర్ధారించేందుకు జిల్లా పోలీసులకు 24 గంటల గడువు ఉంటుందని, ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 2.0, ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ ద్వారా బాధితుల వివరాలు, ప్రమాద వివరాలు, కేసు స్థితిని అనుసంధానించడం జరుగుతుందని తెలిపారు. 112 అత్యవసర సేవలతో అనుసంధానం ద్వారా ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించే వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని, బాధితులకు అందించిన చికిత్సకు సంబంధించి ఆసుపత్రులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి ప్రమాద బాధితుడు నేరుగా ఆసుపత్రిలో చేరినప్పుడు, బాధితుడి వివరాలను టి ఎం ఎస్ వ్యవస్థలో నమోదు చేసి ప్రత్యేక బాధితుడి గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని, ప్రమాద స్థలం, బాధితుడి వివరాలను సంబంధిత డి.ఎస్.పి. కార్యాలయం / పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ప్రమాద స్థలాన్ని, ప్రమాదంలో బాధితుడి ప్రమేయాన్ని పరిశీలించి, ఇప్పటికే నమోదైన ప్రమాద కేసుతో బాధితుడి వివరాలను అనుసంధానిస్తారని తెలిపారు. అవసరమైతే కొత్త ప్రమాద కేసు గుర్తింపు సంఖ్యను రూపొందిస్తారని, అనంతరం ఈ డి ఎ ఆర్ లోని బాధితుడి గుర్తింపు సంఖ్యను టి ఎం ఎస్ బాధితుడి గుర్తింపు సంఖ్యతో అనుసంధానించి, సంబంధిత సమాచారాన్ని ఆసుపత్రికి అందిస్తారని తెలిపారు. పథకం అమలులో జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా - రహదారుల మంత్రిత్వ శాఖ, పోలీస్ శాఖ, ఆసుపత్రులు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తదితర వ్యవస్థలు సమన్వయంతో పనిచేస్తాయని, పథకం అమలును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

రహదారి ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం, చికిత్సా ప్రక్రియను వేగవంతం చేయడం, ఆసుపత్రులు, పోలీసుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో మాట్లాడుతూ పి.ఎం. రహత్ పథకం అమలు విధానంపై సంబంధిత డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సమగ్ర శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. పథకానికి సంబంధించిన విధివిధానాలు, బాధితుల వివరాల నమోదు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో పథకం అమలులో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్దేశించిన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పి.ఎం. రహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా రవాణా అధికారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ సత్యనారాయణ, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ఈ డి ఎ ఆర్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిబంధనల అమలుపై నిశిత పరిశీలన



నిజామాబాద్, అక్టోబర్ 24 : జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో శనివారం అసిస్టెంట్ సైంటిస్టు (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) పోస్టుల భర్తీ కోసం నీ.బీ.టీ విధానంలో ఎగ్జామ్ నిర్వహించగా, పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నీ.నీ. కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది గమనించారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద చేసిన ఏర్పాట్లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వనతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోని ఆయా గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు.ఈ నెల 26న జరుగనున్న పరీక్షలను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ తదితరులు ఉన్నారు.

పోలీసులపై విశ్వాసం పెరిగేలా మరింత కృషి చేయాలి

- సిపి గౌష్ ఆలం

హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వార్షిక తనిఖీలు

పోలీసింగ్ వ్యవస్థ మరింత పటిష్టం కావాలని దిశానిర్దేశం



హుజూరాబాద్, అక్టోబర్ 24: హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం నందర్శించారు. కమిషనర్‌కు హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని పలు విభాగాలను, రికార్డులను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది, వారి విధులు, క్షేత్రస్థాయి పనితీరును అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరింత పారదర్శకత, వేగం పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, కేస్ ప్రాపర్టీ భద్రత, రికార్డుల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొంటూ, స్టేషన్ పరిధిలోని అన్ని నిఘా కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అలాగే పెట్రోలింగ్ వాహనాలు, ఆధునిక పరికరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉపయోగంలో లేని పాత సామాగ్రిని కమిషనరేట్‌కు తరలించి స్టేషన్ ప్రాంగణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పుష్కర పనులను వేగవంతం చేయాలి.

దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు



జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్ 24: గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరంలో పుష్కరఘాట్ల అభివృద్ధి పనులతో పాటు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించిన కమిషనర్ దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి, అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారీగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్షరాభ్యాస మండపం, అద్దాల మండపం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఆలయ పునర్నిర్మాణాన్ని రూపొందించిన ప్రణాళికకు, సంప్రదాయ వాస్తు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు, వ్యత్యాసాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించాలని, గోనె సంచులు, వరి గడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి పటిష్ఠంగా పూర్తి చేయాలన్నారు.వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం వర్యటనకు రానున్న నేపథ్యంలో అప్పటిలోగా పనుల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, నిర్మాణాలు స్పష్టమైన రూపు సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పార్కింగ్, వీఐపీ ఘాట్లు తదితర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలన్నారు. గత పుష్కరాల సందర్భంగా ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వాచ్ టవర్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కరఘాట్లకు ఇరువైపులా ర్యాంపుల నిర్మాణం చేపట్టాలని, గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించే భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పర్యటనలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు కళాశాలలో బోటనీ లెక్చరర్‌ను కొనసాగించాలి

జిల్లా అదనపు కలెక్టర్‌కు కేవీపీఎస్, డీవైఎఫ్ఐ సంఘాల వినతి



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: బెజ్జూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ లెక్చరర్‌గా పనిచేసిన మమతను యథావిధిగా అదే కళాశాలలో కొనసాగించాలని కేవీపీఎస్, డీవైఎఫ్ఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేడం టీకానంద్ తెలిపారు.బెజ్జూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కళాశాల నిర్వహణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జంతుశాస్త్ర అధ్యాపక పోస్టు ఖాళీగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న కళాశాలలో అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలలో బోటనీ లెక్చరర్‌గా పనిచేసిన అధ్యాపకురాలు మమతను 2025 నవంబర్‌లో ఓడీ (ఆన్ డ్యూటీ)పై హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌వల్లిలో ఉన్న బాలికల కళాశాలకు పంపించారని నాయకులు తెలిపారు. ఆమెను తిరిగి బెజ్జూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే బోటనీ లెక్చరర్‌గా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.వెనుకబడిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధ్యాపకుల కొరతను వరిష్కరించడంతోపాటు, మమతను యథావిధిగా బెజ్జూరు కళాశాలలో కొనసాగించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేడం టీకానంద్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: రాష్ట్రంలో కెడాస్ట్రల్ మ్యాపులు లేని గ్రామాల్లో చేపడుతున్న సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేవట్టాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు.శనివారం హైదరాబాద్ లోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, భూ కొలతల అధికారులతో నమీక్ష నమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కెడాస్ట్రల్ మ్యాపులు లేని గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, రైతులు 100 శాతం సర్వేలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాల్లో నివాసం లేని రైతుల వివరాలను, వారి చరవాణి నంబర్లను వ్యవసాయ అధికారుల వద్ద తీసుకొని సమన్వయం చేసుకోవాలని, రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, అటవీ హక్కులను గుర్తించాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ తో కలిసి ఈ నమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కెడాస్ట్రల్ మ్యాపులు లేని గ్రామాలను గుర్తించి మొదటి విడతలో సర్వే నిర్వహించామని, రెండో విడతలో మండలానికి 2 గ్రామాల చొప్పున భూముల రీ సర్వే ప్రక్రియ సాగుతోందని తెలిపారు. రైతులు సర్వేలో పాల్గొనేలా గ్రామాల్లో టాంటాం ద్వారా తెలియజేస్తున్నామని, దూర ప్రాంతాల రైతులకు చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నామని, రీ సర్వే ప్రక్రియను వకడ్బందీగా చేవడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే ఏడీ వినయ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197